## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, | సంచిక: 75 | volume : 1, Issue : 75 | సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఉత్తర కొరియా శక్తి ప్రదర్శన



– హ్వాసోంగ్-20 ఆవిష్కరణతో అంతర్జాతీయ వర్గాల్లో ఆందోళన...

ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా మరోసారి తన సైనిక శక్తిని ప్రపంచానికి చాటింది. వర్కర్స్ పార్టీ స్థాపనకు 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్యాంగ్యాంగ్‌లో రాత్రివేళ భారీ సైనిక కవాతు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, వియత్నాంకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు ప్రత్యక్షంగా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కవాతులో ఉత్తర కొరియా తాజా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి హ్వాసోంగ్-20ను ప్రదర్శించింది. తమ అణు వ్యూహాత్మక శక్తిలో ఇది అత్యంత శక్తిమంతమైన క్షిపణి అని అక్కడి ప్రభుత్వ మీడియా ప్రకటించింది. అమెరికా ఖండాన్ని చేరుకునే పరిధి కలిగిన ఆయుధంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. దీంతో పాటు సుదూర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ లాంచింగ్ వాహనాలు కూడా ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. వేదికపై కిమ్ జాంగ్ ఉన్ పక్కనే రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదేవ్, చైనా ప్రధాన మంత్రి లీ చియాంగ్, వియత్నాం నేత టో లామ్ కూర్చోవడం ఉత్తర కొరియా అంతర్జాతీయ మైత్రి వలయాన్ని స్పష్టంగా చూపించింది. ఈ దేశాలతో కలిసి త్రైపాక్షిక బలమైన బ్లాక్‌ను నిర్మించే ప్రయత్నం జరుగుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రసంగంలో కిమ్ జాంగ్ ఉన్ తమ సైన్యం అజేయమని ప్రకటిస్తూ, విదేశాల్లో తమ సైనికులు “అంతర్జాతీయ న్యాయం కోసం” పోరాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతున్న ఉత్తర కొరియా దళాల్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ కొరియా అంచనాలు ప్రకారం ఈ యుద్ధాల్లో వందలాది ఉత్తర కొరియా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ కూటమి బలపడుతున్న సమయంలో ఉత్తర కొరియా చేపట్టిన ఈ బలప్రదర్శనకు వ్యూహాత్మక ప్రాధాన్యం ఉందని నిపుణులు అంటున్నారు. ఇది కేవలం పరేడ్ మాత్రమే కాకుండా, ఆసియా భూభాగంలో మారుతున్న శక్తి సమీకరణాలకు ఒక పెద్ద హెచ్చరికగా అభివర్ణిస్తున్నారు.

## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు



తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

### హైదరాబాద్-విజయవాడ హైవేపై
## భారీగా ట్రాఫిక్ జామ్..




హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం, ఆదివారం వరుస సెలవులు రావడం, వివాహ వేడుకల కారణంగా హైవేపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. సర్వీస్ రోడ్డు, ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వల్ల చిట్యాల, పెద్దకాపర్తి, పంతంగి టోల్ ప్లాజా, చౌటుప్పల్ దగ్గర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. కిలో మీటర్ల మేర వెహికల్స్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెహికిల్స్ స్లోగా కదులుతుండటంతో.. ఇంకెప్పుడొస్తుందా హైదరాబాద్ అన్నట్లుగా ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు. చౌటుప్పల్ ఏరియాలో వాహనాలు బారులు తీరాయి. పంతంగి టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో.. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను త్వరగా పంపించేందుకు టోల్ ప్లాజా దగ్గర ఎక్కువ గేట్ల నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనాలను పంపిస్తున్నారు. ట్రాఫిక్‌లో అంబులెన్స్‌లు సైతం చిక్కుకుపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో విషాదం



– ప్రతికూల వాతావరణానికి ఇద్దరు ఆర్మీ కమాండోలు బలి...

జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ సందర్భంగా ఇద్దరు ఆర్మీ కమాండోలు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన చోటుచేసుకుంది. చినార్ కార్ప్స్‌కు చెందిన ఎలైట్ పారామిలిటరీ యూనిట్ కమాండోలు లాన్స్ హవిల్దార్ పలాష్ ఘోష్, లాన్స్ నాయక్ సుజయ్ ఘోష్ అక్టోబర్ 6 అర్ధరాత్రి ప్రారంభమైన సెర్చ్ ఆపరేషన్‌లో అదృశ్యమైనట్లు ఆర్మీ వెల్లడించింది. ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందుకున్న వెంటనే కోకెర్నాగ్‌లోని కిష్త్వార్ రేంజ్ పరిధిలోని అహ్లన్ గడోల్ ప్రాంతంలో ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ దళంలో పాల్గొన్న పలాష్ ఘోష్, సుజయ్ ఘోష్ ఆపరేషన్ సమయంలో తీవ్రమైన మంచు తుఫాను, దట్టమైన పొగమంచు కారణంగా జట్టుతో వేరుపడ్డారు. వెంటనే సెర్చ్ టీమ్ మోహరించబడింది కానీ వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారడంతో గాలింపు చర్యలు సుమారు రెండు రోజులపాటు ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాయి. గురువారం పలాష్ ఘోష్ మృతదేహాన్ని గుర్తించగా, శుక్రవారం మరో కమాండో సుజయ్ ఘోష్ మృతదేహాన్ని మంచు గుట్టల్లో కప్పి ఉన్న స్థితిలో అన్వేషక బృందాలు కనుగొన్నాయి. మంచు తీవ్రత, చలి తాకిడి కారణంగా ఇద్దరు కమాండోలు ప్రాణాలు కోల్పోయినట్లు చినార్ కార్ప్స్ అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ ఘటనపై సైనిక అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఇండిగో విమానం ముందు అద్దం పగిలి కలకలం

– పైలట్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది...




మధురై నుంచి 76 మంది ప్రయాణికులతో ముంబైకి బయలుదేరిన ఇండిగో విమానానికి శనివారం తృటిలో భారీ ప్రమాదం తప్పింది. విండ్‌షీల్డ్‌లో పగుళు ఏర్పడటాన్ని పైలట్ గమనించాడు. వెంటనే పరిస్థితిని అర్థం చేసుకున్న పైలట్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు అత్యవసర సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న ముంబై విమానాశ్రయ అధికారులు వెంటనే అత్యవసర సన్నద్ధత చర్యలు చేపట్టారు. రన్‌వేపై సేఫ్టీ టీములు, అగ్నిమాపక విభాగం, మెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉంచబడ్డారు. అప్రమత్తంగా విమానాన్ని నెమ్మదిగా కిందకు దించిన పైలట్, ఎలాంటి ఆటంకం లేకుండా సురక్షిత ల్యాండింగ్ చేయగలిగాడు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ల్యాండింగ్ అనంతరం విమానాన్ని ప్రత్యేక బే నంబర్ 95 వద్ద నిలిపి సాంకేతిక సిబ్బంది పరిశీలన ప్రారంభించారు. ముందుభాగం అద్దం పూర్తిగా చెదిరిపోకపోయినప్పటికీ, పగుళ్లు విస్తరించే ప్రమాదం ఉండటంతో వెంటనే ప్రయాణికులను కిందకు దించారు. విమాన అద్దం పగిలడానికి కారణం ఏమిటనే దానిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. గాల్లో ఒత్తిడి మార్పుల కారణంగా జరిగిందా లేదా సాంకేతిక లోపమే కారణమా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇండిగో ఎయిర్‌లైన్స్ నుంచి ఈ ఘటనపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## 50 వేల భారీ మెజార్టీతో గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దాం..




జూబ్లీహిల్స్ , సోమాజిగూడ డివిజన్ శాలివాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం మన ప్రధాన లక్ష్యం అని, ప్రజలకు చేరువై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. 50 వేల భారీ మెజార్టీ తో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దాం అని అన్నారు. రాబోయే ఉపఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలి. ప్రజల ఆశలు, ఆవేదనలను గమనించి ప్రజా సంక్షేమమే మా దిశ” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ళ, కార్పొరేటర్ సంగీత యాదవ్, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నరేష్, కిరణ్ యాదవ్, మనోజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మజీద్, గోంటీ సాయినాథ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు.. కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఈజీ మనీకోసం కేటుగాడు వేసిన ప్లాన్ చూసి
## పోలీసుల షాక్..!




నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామ పరిధిలోని పలుగు తండాకు చెందిన రమావత్ బాలాజీ నాయక్ సాధారణ యువకుడు. జీవితంలో ఎన్నో సాధించాలని కలలు కన్నాడు. కానీ తన పేదరికం అడ్డు వచ్చింది. 2020లో ఐస్ క్రీమ్ పార్లర్ వ్యాపారం ప్రారంభిస్తానని చెప్పాడు. బంధువుల వద్ద రూ.5 లక్షలు రూ.2ల వడ్డీకి తీసుకున్నాడు. వ్యాపారంలో నష్టపోయి.. రియల్ ఎస్టేట్ వ్యాపారం వైపు అడుగులు వేశాడు. ఇంకేముంది జనానికి మాయ మాటలు చెప్పాడు. అయితే నెలకు వంద రూపాయలకు 2 రూపాయల వడ్డీ అంటేనే కొందరు ఎక్కువని భావిస్తుంటారు. అలాంటిది ఏకంగా రూ.10 నుంచి రూ.16 వరకు ఇస్తామని తెలిసిన వాళ్లకు ఆఫర్ ఇచ్చాడు. ఇలా జనానికి కుచ్చుటోపి పెట్టి సుమారు రూ. 50 కోట్లకు పైగా సేకరించాడు. వద్దిపట్లలోని బాలాజీ నాయక్ ఇంటిపై కొద్ది రోజుల క్రితం బాధితులు దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. బాధితుల ఆందోళనతో జిల్లా పోలీసులు అతడిపై సుమోటోగా కేసు నమోదు చేశారు. బాలాజీ నాయక్ మోసాలపై బాధితులు ప్రజాసంఘాల ఒత్తిడితో పోలీసులు తాజాగా నిందితుడిని అరెస్టు చేశారు. అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మేర మోసానికి బాలాజీ నాయక్ పాల్పడ్డాడని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నిందితుడి నుంచి రెండు విలువైన కార్లు, ఆస్తి పత్రాలు, బాధితులకు ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అధిక వడ్డీ పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య



**మల్యాల, అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన తైదల సునీల్ (23) శనివారం తన వ్యవసాయ పొలంలోని వేపచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. కాగా మృతుడి మొబైల్ ను పరిశీలించగా ఓ మహిళ నెంబర్ నుంచి పలుమార్లు ఫోన్ కాల్స్ ఉన్నాయని, దీంతో తన కుమారుడి మరణానికి సదరు మహిళే కారణమని అనుమానం ఉన్నట్లు మృతుడి తండ్రి లక్ష్మీరాజాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

# భర్త అనుమానాస్పద మృతి పై భార్య పిర్యాదు




**జహీరాబాద్, అక్టోబర్ 12 (మన వార్త):** తన భర్త మృతి పై అనుమానం ఉన్నట్లు జహీరాబాద్ పురపాలక సంఘం పరిది భారత్ నగర్ నివాసితురాలు సంగెం సరిత పోలీసులకు పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సంగెం అనిల్ గౌడ్ (37) వృత్తి మేస్త్రి, భరత్ నగర్ జహీరాబాద్ నివాసితుడు మద్యానికి బానిసై నిత్యం మద్యం తాగుతుండే వాడని అతని భార్య ఇచ్చిన పిర్యాదులో తెలిపిందన్నారు. ఈ నెల 10 వ తేది ఉదయం అందాజ 6 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాక పోవడంతో, కుటుంబ సభ్యులు అతడి గురించి వెతుకగా రాత్రి 11గంటల సమయం లో జహీరాబాద్ పట్టణం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్స్ ప్రక్కన కదలకుండా పడి ఉన్నట్లు గమనించారు. అతని నుదిటి పై గాయం గుర్తించి, వెంటనే జహిరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యుడు పరిశిలించి క్షతగాత్రుడు చనిపోయాడని నిర్ధారించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ గదికి తరలించారు. ఇట్టి మరణంలో తమకు అనుమానం కలదని, మృతుడి భార్య సంగెం సరిత పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# గంభీరావుపేటలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్గం

**–అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో...**

**గంభీరావుపేట .అక్టోబర్ మన వార్త ప్రతినిధి** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు బిజెపి వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరిట రాజన్న దర్శనాలను నిలిపివేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని భాజాపా మండల అధ్యక్షులు కోడె రమేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజన్న మొక్కలు సామాన్య భక్తులకు చెల్లించుకుని రాజన్న దర్శనం




చేసుకునేందుకు ఎల్లవేళలా సదుపాయం కలిగించాలని రాజన్న కోడె మొక్కలు భీమన్నకి ఎలా చెల్లిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిందూ దేవాలయాలలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజన్న ఆలయంలో ఉన్న ( సమాధి )దర్గాను తొలగించాలని ప్రభుత్వాన్ని మండల అధ్యక్షులు కోడె రమేశ్ డిమాండ్ చేశారు. రాజన్న ఆలయం జోలికి వస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రమేశ్ హెచ్చరించారు. నాయకులు పత్తి స్వామి, గంట అశోక్ మాట్లాడుతూ రాజన్న మొక్కలు భీమన్నకి ఎలా చెల్లిస్తారు ప్రశ్నించారు. సామాన్య భక్తులకు రాజన్న దర్శనం ఎల్లవేళలా కలిగించాలని కోరారు ఆలయాన్ని మూసివేస్తే పంచ కట్టుకొని వేలాది మందిగా వచ్చి తలుపులు తెరవక ముందే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు సర్వోత్తమ్ కార్యదర్శులు దుర్గేష్ యాదవ్ తోక స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ రవీందర్ అనిల్ ఎల్లం సత్యనారాయణ రాజేష్ స్వామి ఏలేందర్ దేవరాజు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్కు ఓటు అడిగే హక్కు లేదు...

**–బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి...**

**నిజాంపేట అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న పెంచిన పెన్షన్లు ఇవ్వలేదని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం గ్రామాలకు వస్తే బాకీ ఉన్న పెన్షన్ డబ్బులు ఇవ్వాలని, మాటతప్పిన కాంగ్రెస్కు ఎందుకు ఓటేయాలని వారిని ప్రశ్నించాలని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు, నిజాంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ



ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ బాకీ కార్డు లను విడుదల చేశారు, రెండు సంవత్సరాల పరిపాలన వైఫల్యాలపై బాకీ కార్డు ద్వారా గడపగడపకు ప్రచారం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు,బాకీ కార్డులు ఇంటింటికి పంచాలని కార్యకర్తలకు సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న వృద్ధులకు 2000 పెన్షన్ 4వేలకు పెంచుతున్నామని చెప్పి పెంచిన పెన్షన్ ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకం జాడనే లేదని ఆయన మండిపడ్డారు, రెండు సంవత్సరాల పరిపాలన పై కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని బాకీ కార్డు ద్వారా ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు అది చూపిస్తూ వారిని నిలదీయాలని ఆయన తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో బీ ఆర్ ఎస్ జెండా ఎగుర్తుందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు, 2029 శాసన సభ ఎన్నికలలో కేటీర్ హరీష్ రావు అందదండలతో ఎమ్మెల్యే గా పోటీచేసి గెలుపొందుతునట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో చల్మెటి నాగరాజు, సొసైటీ చైర్మన్లు అందే కొండల్రెడ్డి బాపురెడ్డి మాజీ సర్పంచులు సంగు స్వామి, గోపరి నరసింహులు, రెడ్డి శెట్టి రవీందర్, అరుణ్ కుమార్,మావురం రాజు, మాజీ ఎంపీటీసీలు బాల్ రెడ్డి, చింతల స్వామి, వెంకటస్వామి, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనే నానుడి జహీరాబాద్ కే చెల్లు...!

**–మా గడ్డమీద కారా?నా మాకే లేదు టికానా...**

**–కాలుష్యం మాకు ఖజానా ఉత్తరీయులకు...**

**–వసూళ్లకే పరిమితమవుతున్న కార్మిక సంఘాలు...**

**–పి రాములునేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు...**



**జహీరాబాద్, అక్టోబర్ 12 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలో ఎన్ని పరిశ్రమలు ఉన్నా, స్థానికులకు అడ్డా పనే దిక్కాయే అని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి రాములునేత ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న వ్యాపార సంస్థలైన హొటళ్ళు, మిఠాయి భండారాలు, హార్డ్ వేర్ దుకాణాలు, పరిశ్రమలైనా స్థానికేతరులకే ఉపాధి కల్పిస్తున్నాయని, గుజరాత్, రాజస్థాన్, బీహార్, అస్సాం, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన అనేక మంది కార్మికులను పనిలో పెట్టుకుని స్థానికులకు రోడ్డు పాలు చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. సులబ్ కాంప్లెక్స్ లను కూడా పెద్ద వ్యాపార సంస్థగా ఉత్తర భారతీయు లే కొనసాగించడం ఆశ్చర్యకరం అన్నారు. స్థానికులకు అన్ని హక్కులు కల్పించవలసి వస్తుందని, స్థానికేతరులైతే బానిసలుగా చెప్పినట్లు ఉంటారనే అవకాశంతో, ఇతర ప్రాంతాల నుండి కార్మికులను తెప్పించుకుని వారితో 12 గంటల పని తీసుకుంటూ, ఈఎస్ఐ, పీఎఫ్, సిక్ లీవుల సౌకర్యం కల్పించకుండా సంవత్సరం అంతా పని చేసినా కనీసం బోనస్ ఇవ్వకుండా, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారన్నారు. స్థానికులు అడ్డా కూలీలుగా మారి, కార్మిక జాతరను తలపించేలా వందల మంది రోడ్ల పై. నిలిచి పని కొరకు పడిగాపులు కాస్తున్నారన్నారు. ఇదంతా చూస్తున్న స్థానిక అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం కార్మిక శాఖ అధికారులతో చర్చ చేసి కార్మికులకు న్యాయం చేద్దామన్న సోయి కూడా లేదని విమర్శించారు. ఎనిమిది గంటలు పని చేస్తే 6 వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నట్లు ఓ మహిళ కార్మికురాలు బాధను వెల్లు బుచ్చిందన్నారు. కార్మిక హక్కులను ప్రశ్నిస్తే ఉద్యోగమే పోతుందని, 1000, 1500 వందల రూపాయల బోనస్ చెల్లించి మిఠాయి పొట్లం తో, తీయటి మాటలతో కార్మికులను మభ్య పెడుతున్నారని రాములునేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి లేక కార్మికులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి మనమంతా చూస్తూనే ఉన్నామని, 80 శాతం ఉద్యోగాలను స్థానికులకు కల్పించాలని చట్టాలు చెబుతున్నా.., కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని నిబంధనలు ఉన్నా.., అవేవీ లెక్క చేయకుండా కార్మిక చట్టాలను పూర్తిగా కాలరాస్తూ, యువకులను దేశ ద్రోహులుగా చెయ్యడంలో బాధ్యులుగా నిలిచిపోతారన్నారు. నాయకులు, అధికారులు ఇకనైనా కార్మికుల గురించి ఆలోచించాలని, వారి హక్కులను కాలరాస్తున్న పరిశ్రమల యాజమాన్యాల పై, ఉపేక్షించ కుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మికుల భవిష్యత్తును కాపాడాలని, లేదంటే స్థానిక యువత పెడదారిన పడి, అసాంఘిక కార్యకలాపా లతో మన జీవితాలను బుగ్గిపాలు అయ్యే అవకాశాలు లేకపోలేదని హెచ్చరించారు.

# యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికబద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలి




**మునగాల అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి)** గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్య బైక్ యాత్రలో భాగంగా ఆదివారం సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో యువతను ప్రజలను జన చైతన్యం చేసి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడంలో జరిగే అనర్థాలను వివరించడం జరిగిందని రాచకొండ ప్రభాకర్ టీచర్ సామాజిక కార్యకర్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికబద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు నో డ్రగ్ సేవ్ లైఫ్ అని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. జన చైతన్య బైక్ యాత్రలో భాగంగా దసరా సెలవల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 2300 కిలోమీటర్లు పర్యటించి యువతను ప్రజలను జన చైతన్యం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల అయ్యప్ప స్వామి భక్తులు సతీష్ స్వామి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా మంచిగా చదువుకొని సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు.

# ప్రాథమిక పాఠశాలల పటిష్టత కు కృషి చేయాలి...



**కల్వకుర్తి. అక్టోబర్ 12 మన వార్తా ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా ప్రాథమిక పాఠశాలల సమస్యల పరిష్కారానికి, వాటి పటిష్టతకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని పిఆర్టియు తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి లుఆదివారం రోజున హైదరాబాదులోని రంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లోజరుగుతున్న పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పి.ఆర్.టి.యు. తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు ఎం. చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు కు ప్రాతినిధ్యం చేశారు.ప్రాతినిధ్యం చేసిన అంశాలు 1) ఇప్పటికే ఉన్న ఎస్జీటీ పోస్టులను తగ్గించి వాటిని హైస్కూల్ కు పి.ఈ.టీ గా కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను పిఆర్టియు తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోంది.అట్టి సర్ ప్లస్ ఎస్జీటీ పోస్ట్ లను ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ (పిఎస్.హెచ్ఎం) గా మార్చే విధంగా రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ప్రభుత్వాన్ని ఒప్పించాలి. 2) ప్రాథమిక పాఠశాలలు విద్యారంగానికి పునాది వంటివి .కావున ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టును మంజూరు చేయాలి. అలాగే తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలి. 3) జీ.ఓ 317 వలన వేరే జిల్లాలకు బదిలీ అయి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న స్పౌజ్ ఉపాధ్యాయుల బాధలను అర్థం చేసుకొని స్పౌజ్ ఉపాధ్యాయ బదిలీలు ప్రభుత్వం నిర్వహించడం జరిగింది.కానీ ఇంకా కొద్దిమంది స్పౌజ్ ఉపాధ్యాయులు మిగిలిపోవడం జరిగింది. కావున మిగిలిపోయిన స్పౌజ్ ఉపాధ్యాయులకు కూడా బదిలీలు నిర్వహించి,వారికి న్యాయం చేయాలి.అలాగే317జీవోబాధితులందరికీ కూడా న్యాయం జరిగేలా ప్రాతినిధ్యం చేయాలి. 4) సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకాలపు వేతనాలు వెంటనే చెల్లించాలి. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యం చేయాలి. 5) టి.ఈ.టి. పై మినహాయింపు లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ప్రాతినిధ్యం చేయాలి. 6) ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి. 7).ఆగస్టు లో భర్తీ కాకుండ మిగిలిన ఎస్.ఏ./ఎల్ ఎఫ్ ఎల్/జిహెచ్ఎం పోస్ట్ లను తక్షణమే భర్తీ చేయాలి. 8).సరేందర్, మెడికల్, జిపిఎఫ్ టీ.ఎస్.జి.ఎల్.ఐ.సి. బిల్లు లు తక్షణమే చెల్లించాలి. 7) పెండింగ్ డి.ఎ. లు విడుదల అయ్యేలా, నూతన పి.ఆర్.ఎస్. ని ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రాతినిధ్యం చేయాలనీ పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు ఎం.చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు కు పిఆర్టియు తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివ రామ కృష్ణ గౌడ్, తిమ్మాజిపేట్ ప్రధాన కార్యదర్శి పి.శేఖర్,ఆనంద్, సుధాకర్ గౌడ్ ప్రాతినిధ్యం చేశారు.

# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి. అక్టోబర్ 12 మన వార్తా ప్రతినిధి** మాడ్గుల మండలం తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానోతోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాన్ రెడ్డి అన్నారు.మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన చిత్తపురం రవీందర్ అనారోగ్యనికి గురికావడం గురించి.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆదివారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారామంజూరైన60,000రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు చిత్తపురం అనిల్ కి అందించారు.ఈ కార్యక్రమలో వెల్దండా మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వెల్దండ మండలం మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జయ్య, గణేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్డు వద్ద ఆటో, కారు ఢీ ఆటో డ్రైవర్ గాయాలు



**కోరుట్ల,అక్టోబర్ 12 మన వార్త ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం, మండలంలోని మేడిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ గాయపడ్డాడు. వర్షకొండ గ్రామానికి చెందిన షేక్ సద్దాం హుస్సేన్ (27) అనే వ్యక్తి తన ఆటో (నంబర్ TS21T 7152)లో కిరాయి నిమిత్తం మెట్ పల్లి కి వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మేడిపల్లి ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్డుకి చేరుకున్న సమయంలో నేషనల్ హైవే నుండి ఇబ్రహీంపట్నం వైపు మలుపు తీసుకుంటున్న ఆటోను, మేడిపల్లి గ్రామం వైపునుంచి మెట్ పల్లి వైపు వెళ్తున్న హుండాయ్ ఐ20 కారు (నంబర్ TS16EH 4568) ఢీకొట్టింది. కారు డ్రైవర్ చైతన్యేష్, నిజామాబాద్ నివాసి, అతివేగంగా కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆటో నడిపిస్తున్న సద్దాం హుస్సేన్ ఆటోలో నుంచి కిందపడి కాలికి గాయం అవ్వడంతో 108 అంబులెన్స్ ద్వారా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సద్దాం హుస్సేన్ తండ్రి కాసిం ఫిర్యాదు మేరకు పోలీసులు చైతన్యేష్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు.

## 1228వ మొక్క నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

**-పర్యావరణ పరిరక్షణకు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఆదర్శం...**
**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 12 మన వార్తా ప్రతినిధి...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 12:** పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రేమతో, బాధ్యతతో ప్రతిరోజూ మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఈరోజు తన 1228వ మొక్కను నాటాడు. "వాక్ ఫర్ ట్రీస్" కార్యక్రమంలో భాగంగా ఆయన గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజూ ఒక మొక్క నాటడం కొనసాగిస్తున్నారు. ఆయనతో పాటు ఆర్టిఐ చట్టం 2025 లీగల్ రక్షణ జిల్లా అధ్యక్షురాలు సాయిబాను పాల్గొని తైవాన్ మామిడి మొక్కను నాటారు.విశ్వామిత్ర చౌహాన్ చిన్న వయసులోనే ప్రతిరోజూ మొక్కలు నాటుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించడం విశేషం.ఈ సందర్భంగా సాయిబాను మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చిన్నారుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, అవగాహన కలిగించే బాధ్యత తల్లిదండ్రులదని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు.

## టీ స్టాల్ తో ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయం



**కోదాడ అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి)**
కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదివారం కోదాడ పట్టణంలోని,స్థానిక హుజూర్ నగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెండవ బ్రాంచ్ తార టీ స్టాల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీ స్టాల్స్ ఏర్పాటుచేసి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయం అన్నారు. యువకులు స్వయం ఉపాధి అవకాశాలని కల్పించుకోవాలన్నారు. స్థాపించిన నాటి నుండి నేటి వరకు తారా టీ స్టాల్ మంచి పేరును సంపాదించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు




**మునగాల అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి)**
మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో,వెలిదండ గ్రామానికి చెందిన ఓ యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంపై మునగాల నుంచి వెలిదండ వెళుతుండగా, కారును అధిగమించే ప్రయత్నంలో రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. గ్రామస్తులు వెంటనే స్పందించి అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రమాదాలు జరగకుండా భారీ గేట్స్ ఏర్పాటుచేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్




**కల్వకుర్తి. అక్టోబర్ 12 మన వార్తా ప్రతినిధి.**
మాడుగుల మండల్ కలకొండ గ్రామం లో జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పోయే దారిలో రోడ్డుమీద బారీ గేట్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామంలో ఎక్కువగా ప్రమాదాలుజరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలను నివారించుటకై అంబేద్కర్ చౌరస్తా.జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ వెళ్లే దారిలో తన సొంత ఖర్చులతో కలకొండ గ్రామ ప్రజలకు సందేశాన్ని ఇస్తూ ఏర్పాటుచేసిన భారీ గేట్లను పెట్టించడం జరిగింది. గ్రామ యువత పెద్దలు వాహనాలు మెల్లగా నడపాలని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఇక కలకొండ గ్రామానికి ఎలాంటి అవసరం ఉన్న అన్నివేళలా అందుబాటులో ఉండి తన శాయశక్తుల సమస్యను పరిష్కరించే విధంగా పాటు పడతానని చింతపల్లి వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ బచ్చుమోని మలేష్ యాదవ్. సుమన్ గౌడ్.చింతపల్లి మల్లేష్ గౌడ్. సముద్రాల వెంకటయ్య, ఏలేటి నారయ్య,గోరంట్ల చంద్రయ్య. శివ యాదవ్, శీను యాదవ్. బూరెల శేఖర్, తానేష్, పర్వతాలు. ఏలేటి శ్రీను జాంగిర్,జల్లెలశ్రీశైలం,ఉడుతల వెంకటయ్య, నక్కరికంటే వెంకటయ్య,పులి మహేష్. యాదయ్య.సింగం రాము,రాజిరెడ్డి, తాండ్ర చెన్నయ్య, గోరంట్ల శ్రీశైలం నాయిని సత్యనారి, డొంకి శేఖర్,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఐక్యతతోనే హక్కులను సాధించుకోవాలి : ఉపాధ్యక్షుడు పర్శ హనుమన్లు



**గంభీరావుపేట .అక్టోబర్ 12 మన వార్త ప్రతినిధి.**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలి ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హనుమాన్లు ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ లు అందరు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజుల జెండా ఎగరవేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మండ్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలానికి చెందిన కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెరమల్లె లింగయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్శ హన్మండ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ముదిరాజ్ లు ఐక్యాంగా ఉండి హక్కులను సాధించుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం సంతోషకరమన్నారు. అలాగే ముదిరాజ్ ల చిరకాల కోరిక అయిన బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలంటూ చేస్తున్న విజ్ఞప్తిని కూడా పరిగణన లోకి తీసుకుని ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు. శాత్రబోయిన లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్, గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు ముచ్చ ఆనందం, మండల సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య, కోశాధికారి తోక దేవదాసు, గ్రామ కార్యదర్శి పేరిమల్లి బాలరాజు, కోశాధికారి పాల్వంచ సంతోష్ లతోపాటు అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయల దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

**-దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి పొందాలని...**
**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ స్పష్టంచేశారు....**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 12 (మనవార్త ప్రతినిధి)** దీపావళి సీజన్‌లో తాత్కాలిక టపాకాయల షాపులు ఏర్పాటుచేయదలచిన



వ్యాపారులు తమ తమ డివిజన్ల పోలీస్ కార్యాలయాలను సంప్రదించి, నిర్దేశిత దరఖాస్తు పద్ధతిలో అనుమతి పొందాలని ఆయన సూచించారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పినట్లయితే ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ 1884 మరియు రూల్స్ 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదనంగా, టపాకాయల దుకాణదారులు తప్పనిసరిగా ఈ క్రింది నిబంధనలు పాటించాలన్నారు: టపాకాయల షాపులు నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలోనే ఏర్పాటు చేయాలి. సంబంధిత ఎన్.ఓ.సి సర్టిఫికేట్ తప్పనిసరి.ఒక క్లస్టర్‌లో 50 షాపులకు మించరాదు. జనావాస ప్రాంతాలు, కళ్యాణ మండపాలు, సమావేశాల కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.సంబంధిత అన్ని శాఖల అనుమతులు పొందిన తర్వాత మాత్రమే షాపులు ప్రారంభించాలి.ప్రతి దుకాణదారుడు తన దుకాణ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి.ఎస్పీ రోహిత్ రాజు ప్రజల భద్రత కోసం ఈ చర్యలు తప్పనిసరని, పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కొనసాగుతున్న అపోలో కార్మికుల సమ్మె నేటికీ ఆరవ రోజు...

**-యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు నెరవేర్చాలి కార్మికుల డిమాండ్...**
**చేగుంట అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి)** అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ 69 మంది కార్మికులు అపోలో ట్యూబ్స్ కార్మికుల సమ్మె బాటపట్టారు, స్థానికంగా పర్మినెంట్ అయిన 69 మంది కార్మికులలో ముగ్గురిని వివిధ రాష్ట్రాలకు బదిలీ చేయడం తో



అట్టి బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు గత ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు, కార్మికులు సమ్మె చేస్తున్న యాజమాన్యం కార్మికులతో చర్చలు జరపకపోవడంతో బదిలీలను రద్దు చేసే వరకు సమ్మె విరమించేది లేదని వారు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ముగ్గురు కార్మికులను ఢిల్లీ చత్తీస్గడ్ లాంటి రాష్ట్రాలకు బదిలీ చేస్తున్నందుకు నిరసనగా 69 మంది కార్మికులు సమ్మె లో పాల్గొంటున్నామని, కార్మికులను అక్రమంగా బదిలీ చేయడం సిగ్గుచేటని బదిలీలను వెంటనే రద్దు చేయాలని వాటి మీద చేశారు, ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న కూడా కంపెనీ యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేదని కార్మికులకు న్యాయం జరిగే వరకూ సమ్మెను కొనసాగిస్తామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కుల్ల నర్సింలు, రాజ్ కుమార్, చవాన్ సురేష్, కుమార్, నవీన్ యాదవ్, పెద్ద కృష్ణ, సునీల్ పాస్వాన్, తదితరులు పాల్గొన్నారు

## భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

**-అందరి సలహాలు, సూచనల మేరకు గుడి అభివృద్ధి, విస్తరణ పనులు చేయిస్తాం...**
**-రాజన్న ఆలయ మూసివేత ఉండదు.. స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయి...**
**-రాజన్నకు మొక్కలు, ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు...**



**-ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలి...**
**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**వేములవాడ, అక్టోబర్ - 12 ( మన వార్త ప్రతినిధి)**
భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై ఆలయ ఆవరణలోని చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ ఆదివారం మాట్లాడారు.శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు. రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించామని వివరించారు.రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి కల్పించాలని ఉద్దేశంతో ఆలయ అభివృద్ధి, విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో మొక్కులు, ఇతర పూజలు చేసుకునేందుకు రూ. 3. కోట్ల 48 లక్షలతో ఏర్పాట్లు చేశామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు యధావిధిగా అన్ని పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాజన్న ఆలయంలో భారీ యంత్రాలతో పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. భక్తుల భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని తెలిపారు.రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ అనేది భక్తుల ఎజెండా అని పేర్కొన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని స్పష్టం చేశారు.అందరి సలహాలు సూచనల మేరకు పనులు చేపడుతామని విప్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేయిస్తున్న పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ..



**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** ఓటు చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగురి మొగిలి అధ్వర్యంలో పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రజల నుంచి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు సూచన మేరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాలు చేసరిస్తున్నట్లు తెలిపారు.దేశంలో బిజెపి పరిపాలన వచ్చాక ప్రజల ఓటును బిజెపి చోరీ చేస్తూ అధికారంలోకి రావడం జరుగుతుందని, రాహుల్ గాంధీ ఆధారాలతో భారత ఎన్నికల కమిషన్ కు పలుమార్లు సమర్పించడం జరిగిందని అన్నారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు, ఓటు హక్కును ఎవరు చోరీ చేయకుండా కాపాడాలని భారత ఎలక్షన్ కమిషన్ కు ప్రజల ద్వారా సంతకాలు స్వీకరించి పంపించే భాగంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి వారి సంతకాలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. భారత్ ఎలక్షన్ కమిషన్ కు ప్రతి పౌరుల ఓటర్ కార్డు ఫోటోతో సహా ప్రదర్శించాలని మరియు ఓటును తొలగించడానికి అతని అఫిడవిట్ లేనిది ఓటును తొలగించరాదని ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేశారు. భారతీయ ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి, ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఈసీపై ఉంది కానీ ఎన్నికల సంఘం ప్రధాని మోడీ చేతిలో బంది అయిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్ సలీం, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి పింగిలి రాకేష్, పింగిలి రమేష్,మాజీ పట్టణ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల మోహన్, జమ్మికుంట మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ పొనగంటి రవీందర్,ఎండ్. సలీం, పిట్టల రమేష్, నరిగే సుమన్ దొగ్గల భాస్కర్, గుర్రపు ప్రవీణ్, ముద్దమల్ల రవి, అజయ్ గౌడ్, చెంచాల శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కట్ట దేవేంద్ర చారి, నల్లగాషా కొమురయ్య, దొడ్డే నవీన్, ఆడెపు కిరణ్, మంద అశోక్ గౌడ్, గుల్లి జపానియా, కొలుగూరి శ్రీనివాస్, కోడిగుడి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యమైన ముహూర్తం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా వివాహాల జోరు



**కోదాడ అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి)** దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆదివారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా వివాహాలు జోరుగా జరిగాయి. వందలాది జంటలు ఒక్కటయ్యాయి. పట్టణాల్లో, గ్రామాల్లో వివాహ వేడుకల సందడి నెలకొంది. ఒకే ముహూర్తానికి వివాహాలు ఉండడంతో ఫంక్షన్ హాల్స్ కు భారీ గిరాకీ ఏర్పడింది. ఫంక్షన్ హాల్స్ అందుబాటులో లేక కొందరు ఇండ్ల వద్దే వివాహ వేడుకలు జరుపుకున్నారు. క్యాటరింగ్, బ్యాండ్ మేళాలకి భారీ గిరాకీ ఏర్పడింది. పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీలు వివాహ వేడుకలకు హాజరయ్యారు.

## టేకులగూడెం ఇసుక క్వారీలో అక్రమంగా డబ్బులు వసూళ్లు

**-స్టాక్ యార్డ్ లో ఒక్కు లారీ లోడింగ్ కు 3500 రూపాయలు వసూలు...**

**వాజేడు అక్టోబర్ 12 మనవార్త** వాజేడు మండలంలోనీ టేకులగూడెం గ్రామంలోనీ ఇసుక స్టాక్ యార్డ్ లో డిడి లతో వచ్చు లారీ డ్రైవర్ల దగ్గర లోడింగ్ చేయుటకు 3500 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వానికి ఆదాయం రావడం కొరకు,గిరిజనులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టత్మకంగా గిరిజన సొసైటీలు ఏర్పాటు చేసింది. గిరిజన సొసైటీ సభ్యులతో రేజింగ్ కాంట్రాక్టర్ లు అనదికారంగా నిబంధనలకు విరుద్ధంగా అగ్రిమెంట్ చేసుకొని,గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఉపాధి లేకుండా గిరిజనులకు బదులుగా భారీ యంత్రాలను ఉపయోగించి,గోదావరి నది గర్భాన్ని చిల్చుతూ,బుగర్భ జలాలు అడుగంటే విధంగా తావ్వకాలు జరిపి టిప్పర్లతో 163 వ జాతీయ రహదారినీ అనుకోని ఇరువైపులా ఇసుక రాసులు పోశారు.ఆన్లైన్ ద్వారా ఇసుక కొనుగోలు బుకింగ్ చేసుకొని డిడిలతో వచ్చే లారీలకు స్టాక్ యార్డ్ లో ఎటువంటి లోడింగ్ చార్జీలు తీసుకోకుండా సొసైటీ సభ్యులు లోడింగ్ చేయాలి. కానీ టేకులగూడెం ఇసుక క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా డిడిలతో వచ్చే లారీ డ్రైవర్ల దగ్గర ఒక్కొక్క లారికి 3500 రూపాయల చొప్పున ఇసుక క్వారీలో రేజింగ్ కాంట్రాక్టర్ నిర్వాహకులు అక్రమంగా వసూలు చేస్తున్నారు.టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్ లు ఇష్టం వచ్చిన తీరుగా నిబంధనలు పాటించకుండా స్టాక్ యార్డ్ లోని ఇసుకను 163 వ జాతీయ రహదారిపై డంపుచేసి భారీ యంత్రలతో లోడింగ్ చేస్తున్నారు.గోదావరి నదిలోని ఇసుకతో టేకులగూడెం గ్రామంలోని ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్ లు క్వారీ లోడింగ్ మొదలు పెట్టిన నుండి వర్షాలు పడేటప్పుడు లారికి 5000 రూపాయలు, వర్షాలు లేని రోజులలో 3500 రూపాయలు వసూలు చేస్తున్నారు.సుమారుగా 3000 లారీలు లోడింగ్ చేసినందుకు ఒక్కొక్క లారికి 3500 రూపాయల చొప్పున ( 150 లక్షలు ) ఒక కోటి వేభై లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసి జేబులు నింపుకున్నారని వాజేడు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.163 వ జాతీయ రహదారిపై ఇసుక లోడింగ్,లారీల పార్కింగ్ చేస్తుండడంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఛత్తీస్గడ్ రాష్ట్రనికి వెళ్లి వచ్చే వాహనాదారులు, ప్రయాణికులు దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.టిఎస్ఎండిసి పిఓ,ములుగు జిల్లా సహాయ సంచాలకులు, గనులు, భూగర్భ శాఖ తనిఖీ చేసి ఏజెన్సీ ప్రాంతంలోని ఖనిజా సంపాదతో రేజింగ్ కాంట్రాక్టర్ లు లారీ డ్రైవర్ల దగ్గర అక్రమంగా వసూలు చేయకుండా చేయాలనీ వాజేడు మండల ప్రజలు కోరుతున్నారు.



## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర సీఎం ఓఎస్డీ శ్రీనివాస్....



**వేములవాడ అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ.ఎస్.డీ వేముల శ్రీనివాస్ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందస్తుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి: వాచనంతో స్వాగతం పలికారు. తదుపరి దర్శనం మరియు అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ప్రధాన ఆలయ ఏ.ఈ.ఓ బి.శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ కి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## మచ్చబొల్లారంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆశ వర్కర్లకు కనీస వసతులు కల్పించిన బీఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, అక్టోబర్ 12 మన వార్త :** ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని 133వ డివిజన్ మచ్చబొల్లారంలోని ఏ.ఆర్.కే హెూమ్స్, వీ.బి.సిటీ, తుర్కపల్లి బొల్లారం ప్రాంతాల్లో ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ,పోలియో కార్యక్రమాల సమయంలో ప్రభుత్వంనుంచి తగిన కనీస వసతులు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తాగునీరు, కూర్చునే సౌకర్యం, టెంటు వంటి మౌలిక వసతులు అవసరం అని పేర్కొన్నారు.వారి సమస్యలను గమనించిన బీఆర్ఎస్ నాయకుడు మహేష్ చెలిమెల వెంటనే స్పందించి అవసరమైన కనీస వసతులు సమకూర్చడం ద్వారా ఆశ వర్కర్లకు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 773 మంది చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మొహమ్మద్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ను సందర్శించిన ఎంపీ రాజ్యసభ మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 12( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ను సందర్శించిన ఎంపీ రాజ్యసభ మరియు మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి రేణుకా చౌదరి, 7వ దశ సిఇ శ్రీ కె.శ్రీనివాస్ బాబు మరియు కలెక్టర్ శ్రీ జితేష్ పటేల్తో రద్దు చేయబడిన కెటిపిఎస్ ఓ అండ్ ఎం సైట్లో 2ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను స్థాపించే అవకాశంపై చాలా సుదీర్ఘ చర్చలు జరిపారు. సెప్టెంబర్ 11, 2025న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆమె ఒక లేఖ రాశారు మరియు ఇదే విషయం అక్టోబర్ 11 2025 న వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి తో చర్చించారు, పాల్వంచ కెటిపిఎస్ విస్తరణపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయం లో శ్రీమతి రేణుకా చౌదరి ప్రత్యక చొరవ చూపుతూ అమలుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు, ఇది సాధించే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని కూడా అన్నారు

## కౌకూర్లో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం ..ప్రతి చిన్నారికి టీకా...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, అక్టోబర్ 12 మన వార్త :** మైనంపల్లి హనుమంతరావు చురుకైన నాయకత్వంలో, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సామాజిక సేవకర్త తుడిమెళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో కౌకూర్లోని ఓం శ్రీ కన్స్ట్రక్షన్ సైట్ల సమీప ప్రాంతంలో ఈరోజు పల్స్ పోలియో టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రాంతంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు తాత్కాలిక నివాసాల్లో నివసిస్తూ ఉండటంతో, వారికి పోలియో టీకా ప్రాముఖ్యతపై సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అల్వాల్ రూట్ సూపర్వైజర్లు జగన్,అరుణ అలాగే కౌకూర్ అసిస్టెంట్ రూట్ సూపర్వైజర్ ప్రమీలా చిన్నారులను గుర్తించి వారికి టీకాలు వేయడంలో కీలక పాత్ర పోషించారు.ఏ చిన్నారినీ వదిలిపెట్టకుండా ప్రతి అర్హత గల పిల్లవారికి పోలియో చుక్కలు వేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అస్లాం, శివరాజ్, శ్రీను, ఆమీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శ్రీరంగాపురం అక్టోబర్ 12 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974 - 75 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల యొక్క మరియు ఆనాటి ఉపాధ్యాయుల యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది.ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలపడం జరిగింది

## కౌశిక్ రెడ్డి ని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయి...

**-ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి కి వెన్నులో వణుకు...**

**-జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...**

**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి కి వెన్నులో వణుకు పుడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు.ఆదివారం జమ్మికుంట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి,శీలం.శ్రీనివాస్, బండి కళాధర్ లు మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి మాటిమాటికి ఆ సందర్భంగా ఈటల రాజేందర్ పైన అవాకులు చేవాకులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను మోసం చేయడాన్ని ఈటల రాజేందర్ పత్రిక ముఖంగా ఎండ గట్టారని, రాజ్యాంగ బద్ధంగా నిలువ నటువంటి రిజర్వేషన్లు ఇచ్చి బీసీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నారని దీనిపైన బీసీలందరూ జాగ్రత్తగా ఉండాలని, తొందరపడి ఎన్నికల్లో పోటీచేసే వ్యక్తులు ఎవరు కూడా డబ్బులు ఖర్చు పెట్టకూడదని, ఈటల రాజేందర్ ముందే చెప్పారని, దీనితో యావత్ తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల నుండి పోటీ చేసే ఆశావాహులు ఈటల రాజేందర్ ఇచ్చిన పిలుపుకు హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కోర్టు తీర్పు అనంతరం హుజురాబాద్ లో ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పు అంటారని, గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాదారణ ఉన్నటువంటి బిజెపి వ్యక్తులకు టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని ఇటల రాజేందర్ చెప్పారని, కానీ ఎలాంటి సంబంధంలేని కౌశిక్ రెడ్డి ఆసందర్భంగా ఈటల రాజేందర్ హుజురాబాద్ మరియు మల్కాజ్ గిరి ప్రజలను మోసం చేస్తున్నాడని,అతని రాజకీయ జీవితం అయిపోయిందని కౌశిక్ రెడ్డి మాట్లాడడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి ఈటల రాజేందర్ అని తెలిపారు.కౌశిక్ రెడ్డికి దమ్ముంటే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని బిజెపి డిమాండ్ చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేగా లేనప్పటికీ ఈటల రాజేందర్ కౌశిక్ రెడ్డి కంటే ఎక్కువ హుజురాబాద్ ప్రజలకు సేవ చేస్తున్నాడని, దీనిపైన చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. 20 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఈటల రాజేందర్ కంటికి రెప్పలాగా కాపాడుకున్నాడని, కానీ నువ్వు గెలిచిన తర్వాత కనీసం హుజురాబాద్ ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈటల రాజేందర్ పైన ఆరోపణలు చేస్తే గొప్ప నాయకుడిని అవుతాను అనుకుంటున్నావు కానీ హుజురాబాద్ ప్రజలు నిన్ను అసహ్యించుకుంటున్నారనే విషయం నీకు తెలవకపోవడం బాధాకరమని అన్నారు. కుటుంబంతో సహా చస్తామని చెప్పి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి హుజురాబాద్ ప్రజలను మోసం చేసి గెలిచిన నీకు ఈటల రాజేందర్ ని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఈటల రాజేందర్ ని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే ఉంటుందని చురకంటించారు. గత 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఈటల రాజేందర్ స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారని, ఆ విషయం నీ పక్కనున్న నాయకులను అడిగి తెలుసుకోవాలని కౌశిక్ రెడ్డికి సూచించారు. నీవు చిల్లర గాడివి, టికెట్లు అమ్ముకునే బ్లాక్మేలర్ అని చెప్పి నీ పట్ల నీ అధినాయకత్వానికి నమ్మకం లేదు కనుకనే నీకు టికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు అని తెలిసి మాట్లాడుతున్నావని బిజెపి ఘాటుగా వ్యాఖ్యానించారు. హుజురాబాద్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, హుజురాబాద్ అభివృద్ధి కోసం పనిచేయవలసిన నీవు వాటిని గాలికి వదిలేసి రీల్స్ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నావని ఆరోపించారు. ఇలాంటి చిల్లర వేషాలు వేసే నీకు ఈటల రాజేందర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, మరొసారి ఈటల రాజేందర్ గురించి అవాకులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో నిన్ను తరిమికొట్టే రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు బండి కళాధర్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బిజెపి నాయకులు మాసాడి ముత్యం రావు, పల్లె వెంకట్ రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, నల్ల సుమన్, కంకణాల రమారెడ్డి, గాదె మహేష్, కొమ్ము అశోక్, కొత్త శ్రీనివాస్, ఎనగంటి శ్రీనివాస్, కోరే రవీందర్, రాచపల్లి వెంకటేష్, ఇజ్జగిరి సంపత్, సుంకరి శ్రీరామ్ రెడ్డి, పల్లపు రవి, పుప్పాల రాములు, మోడెం రాజు, గండికోట సమ్మయ్య, ఉడుగుల మహేందర్, గాలేటి సురేందర్ రెడ్డి, మౌటం వెంకటేష్, బొబ్బల విజయా రెడ్డి, బాపూరావు, రవిచందర్ రెడ్డి, గండికోట సమ్మయ్య,మేకల సుధాకర్ రెడ్డి, ముకుంద సుధాకర్, మాడుగు ప్రవీణ్, మురహరి శంకర్, బకతట్ల రాజన్న, దెబ్బేట రాజు, గిరవెన విజేందర్, అబిడి సురేందర్ రెడ్డి, రాకేష్, జోడు సంపత్, సంజీవ్, మురికి మహేష్, బొజ్జ శరత్, మొగిలి, టీవీఎస్ శ్రీను, దాగు అశోక్ రెడ్డి, బల్సుకురి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు శుభ్రత లేక ప్రజలకు ఇబ్బందులు




**–రోడ్డు పై మట్టి,దుమ్ముతో రాకపోకలకు అంతరాయం...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి వివేకానంద చౌరస్తా వరకు,అలాగే బైపాస్ తారు రోడ్డును ఆనుకొని ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము ఎగిసి పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది.గ్రామానికి ప్రధాన మార్గంగా ఉన్న ఈ రోడ్డుపై రోజూ వాహన రాకపోకలు ఎక్కువగా ఉండటంతో దుమ్ము మరింతగా వ్యాపిస్తోంది.దాంతో పిల్లలు,వృద్ధులు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు.రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించి,శుభ్రపరిచే చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులు,పంచాయతీ సిబ్బందిని గ్రామస్థులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఛలో రవీంద్రభారతి..

**–హైదరాబాద్ కి తరలివెళ్లిన ఆర్ టి ఐ సభ్యులు...**


**జమ్మికుంట/ హుజూరాబాద్, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరుగుతున్న ఆర్ టి ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజవర్గం నుండి ఆర్ టి ఐ సభ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ముందుగా హుజురాబాద్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ఆర్ టి ఐ నినాదాలు చేశారు.కార్యకమంలో హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు పైడయ్య ,ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీను,హుజురాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్ పలు మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలియోను కలిసికట్టుగా నిర్మూలద్దాం

**–చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య...**

**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 12:(మన వార్త ప్రతినిధి )** చేవెళ్ల కేంద్రంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, ఈ సందర్భంగా ఎంల్ఏ మాట్లాడుతూ చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లి తండ్రులు కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# బోడుప్పలో పల్స్ పోలియో కార్యక్రమం



**మేడిపల్లి, అక్టోబర్ 12, మన వార్త**

వైద్యారోగ్య శాఖ తలపెట్టిన పల్స్ పోలియో ప్రత్యేక డ్రైవ్ లో బాగంగా బోడుప్పల్ యు పి ఎచ్ సి పరిధిలో 12 బూత్ లు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్ లో పోలియో ప్రభలుతున్న దృష్ట్యా, భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 290 జిల్లాలో పోలియో డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాలను ఎంపిక చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హేమా నగర్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన బూతులో డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో సూమారు ఏడు వందల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. ఈనెల 13 నుండి 15 వరకు ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని పోలియో రహిత దేశంగా మార్చడానికి సహాకరించాలని సూచించారు. అంగవైకల్యం లేని నిండు జీవితానికీ రెండు చుక్కలు అవసరమని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంధ్య, జ్యోతి మున్సిపల్ ఉద్యోగి కుమార్ తదితరులు ఉన్నారు.

# రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలి

**–మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్...**

**–రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతు ఆత్మీయ సమ్మేళనం...**

**అశ్వారావుపేట్ ,అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి)** దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామ సమీపంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సభలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా పామాయిల్ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందగలరని సూచించారు. అలాగే, రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలని ఎమ్మెల్యే జారె పిలుపునిచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు.మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించినందుకు ఆయిల్ ఫెడ్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.మంత్రి తుమ్మల పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చించి, వారి అనుభవాలను, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా మారనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పామాయిల్ సాగులో అధిక దిగుబడుల కోసం రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ మేనేజర్ కళ్యాణ్ ఆలపాటి ప్రసాద్ రైతు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంద్‌ను జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 12 (మన వార్తా ప్రతినిధి )**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించబడనుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బంద్‌ను సంపూర్ణంగా జయప్రదం చేయాలని జిల్లా నాయకులుపిలుపునిచ్చారు.నేతలు తెలిపారు రాష్ట్ర జనాభాలో బీసీలు సగానికి పైగా ఉన్నప్పటికీ, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో వారికీ సరైన ప్రతినిధిత్వం లేకపోవడం విచారకరం. ప్రభుత్వాలు బీసీల వాస్తవ స్థితిని గుర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు.ఇక మౌనం సరి కాదు. బీసీల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం అందరం ఒక్కటిగా నిలబడి, అక్టోబర్ 14న జరిగే బంద్ విజయవంతం చేయాలి. ఇది బీసీల గౌరవం కోసం జరగబోయే ఉద్యమం” అని నేతలు పిలుపునిచ్చారు.సంఘం నాయకులు విద్యార్థులు,వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ఎస్సీ ఎస్టీ నాయకులు అందరూ బంద్‌లో చురుకుగా పాల్గొని తమ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.బీసీల ఆర్థిక, విద్యా, రాజకీయ స్థితి క్షీణిస్తోంది. ప్రభుత్వ పథకాల నుండి బీసీలు.పక్కనపడుతున్నారుఈ బంద్ ద్వారా ప్రభుత్వం కళ్ళు తెరచి చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయాలి” అని అన్నారు.కొదుమూరి సత్యనారాయణ రాష్ట్రప్రధానకార్యదర్శికురిమెల్ల శంకర్ అధ్యక్షుడుభూపతి శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శిబండి రాజ్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడుపితాని సత్యనారాయణ జిల్లా గౌరవ అధ్యక్షుడురాజేశ్వరి రాష్ట్ర సంఘం మహిళా నాయకురాలు కొంపల్లి మునీలజిల్లామహిళాఅధ్యక్షురాలుమల్లెలఉషారాణి.గౌరవసలహాదారు.బీసీల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం అక్టోబర్ 14 బంద్‌ను విజయవంతం చేద్దాం

# శరీర దానమునకు మహిళా అంగీకారం..



**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):**

శరీర దానమునకు అంగీకరించిన సాంబారి స్వరూప. అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.ఆబాది జమ్మికుంట రాధాస్వామి సత్సంగము సభ్యురాలు అయిన భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లింగాల గ్రామ నివాసి అయిన సాంబారి స్వరూప(52) తన మరణానంతరము తన శరీరాన్ని వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ కు దానం చేయుటకు అంగీకార పత్రము సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందించారు. శరీరధాత సాంబారి స్వరూప కు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం సదాశయ ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, మరియు ఆబాది జమ్మికుంట రాధాస్వామి సత్సంగం నిర్వాహకుడు మద్దెర్ల సారంగపాణి పాల్గొని శరీరధాతకు అభినందనలు తెలిపారు.

# పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల ప్రధమ కర్తవ్యం...



**–బోడుప్పల్లో పోలియో చుక్కలు ప్రారంభించిన సింగిరెడ్డి పద్మారెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 12, మనవార్త.**

పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఐఎన్ కాలనీలో స్థానిక మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రారంభించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యతగా భావించి ప్రజలలో మరింత అవగాహన కల్పించాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ ఇతర నాయకులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తే జైలుకే...




**–బొలెరో ట్రాలీ సీజ్ డ్రైవర్,ఓనర్ రిమాండ్...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో ట్రాలీని పట్టుకున్నారు.ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు అదనపు ఎస్సై జి.లక్‌పతి తెలిపారు.ఈ ఘటనలో బొలెరో ట్రాలీ డ్రైవర్‌గా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన చౌదరి వెంకటేష్,వాహనం యజమానిగా కందుకూరి సాయికుమార్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు పంపినట్లు ప్రమోషన్ తర్వాత వివరాలు ఎస్సై తెలిపారు.అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# సమాచార హక్కు చట్టంతో అక్రమాలకు చెక్ పెట్టొచ్చు






**– రాష్ట్రం అంతటా సమాచార హక్కు చట్టం అవగాహనా సదస్సులు నిర్వహిస్తాం...**

**– ఫోరమ్ ఫర్ ఇన్ఫర్మేషన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్...**

**వేములవాడ ,అక్టోబర్ 12( మన వార్త )**

ప్రజలు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సమాచార హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ అన్నారు. ప్రశ్నించడం మన ప్రాథమిక హక్కు.. ఆ హక్కుని ప్రశ్నించకపోతే జీవితాంతం బానిసలుగా మిగిలిపోతాం.. సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం ఈ సమాచార హక్కు చట్టం.. అక్టోబర్ 12 రోజున ఈ చట్టం అమల్లోకి వచ్చిన రోజు.. ప్రజలు ఎవరైనా అధికారులు అక్రమాలకు పాల్పడితే సమాచార హక్కు చట్టం అనే అస్త్రం ద్వారా అక్రమాలను వెలికి తీసీ, ప్రజాధనం వృధా కాకుండా కాపాడటమే ఈ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక హక్కు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని కరుణాకర్ తెలిపారు.

# మున్నూరు కాపు సభ్యత్వాలు నమోదు...




**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):**

మున్నూరు కాపు ఉమ్మడి హనుమకొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు, అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రాజయ్య ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని మున్నూరు కాపు సభ్యత్వాలు సేకరించి సభ్యత్వాల నమోదు బుక్కులను ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సీనియర్ మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల రాజేందర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 12, మనవార్త.**
ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించిన రజిత పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా పోలియోను అంతమో దించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి,అల్వాల భాస్కర్, కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా,జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగాల్లా సతీష్,సతీష్,మహిళ నాయకులు రూతమ్మ,మహిళ అధ్యక్షులు రేణుక, కవిత, నతదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు...



మార్చి నాటికి 15 లక్షల కోట్లకు వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చంటున్న ఇక్రా

న్యూఢిల్లీ : దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ (Gold Loan) మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది. అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.కిలో వెండి రూ.1,71,500 వెండి ధర శుక్రవారం ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్ ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు.. రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే.. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల

# లాభాల్లో దేశీయ మార్కెట్లు



ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 328.72 పాయింట్లు లాభపడి 82,500.82కి చేరుకున్నది. మరో సూచీ నిఫ్టీ కూడా 103.55 పాయింట్లు అందుకొని 25,285.35 వద్ద స్థిరపడింది. దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ 2.16 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు మారుతి సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, బీఈఎల్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌సీఎల్, మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. మరోవైపు, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటర్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి.

# టాటా సన్స్ లిస్టింగ్ జరగాల్సిందే




న్యూఢిల్లీ: టాటా ట్రస్ట్స్ బోర్డు మీటింగ్ వాడి వేడిగా జరిగినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో టాటా గ్రూప్ కంపెనీల మాతృ సంస్థ టాటా సన్స్ షేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాల్సిందేనని షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పీ) గ్రూప్ పట్టుబట్టింది. దీనికి సంబంధించి ఎస్‌పీ గ్రూప్ చైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ ఒక ప్రకటన విడుదల చేశారు. షేర్లను లిస్ట్ చేస్తేనే టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉన్న టాటా ట్రస్ట్స్ ట్రస్టీల ఇంటి పోరుకు తెరపడి, కంపెనీ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. టాటా సన్స్ ఈక్విటీలో ఎస్‌పీ గ్రూప్ 18.37 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో ఎస్‌పీ మిస్త్రీ చేసిన ప్రకటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్‌బీఐ ఆదేశించినా గత నెలాఖరులోగా టాటా సన్స్ కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయించలేక పోవడంపైనా మిస్త్రీ ఈ సమావేశంలో ట్రస్టీలను నిలదీసినట్టు సమాచారం. ఇప్పటికైనా వీలైనంత త్వరగా టాటా సన్స్ లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ చర్య టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీల్లో వాటాలు ఉన్న 1.2 కోట్ల మంది వాటాదారులకూ మేలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. టాటా ట్రస్ట్స్ ట్రస్టీల ఇంటిపోరుతో చైర్మన్ నోయెల్ టాటా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్ కూడా ఇటీవల జరిగిన భేటీలో టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌లను నిలదీసినట్టు సమాచారం. ఈ ఇంటిపోరు ముదిరితే దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానంలో ఉన్న టాటా గ్రూప్ కంపెనీల పనితీరుపైనా ప్రభావం పడుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

# టీటీకే ప్రెస్టీజ్ ఎమిరిటస్ చైర్మన్ టీటీ జగన్నాథన్ కన్నుమూత



న్యూఢిల్లీ: కిచెన్ మొఘుల్‌గా సుప్రసిద్ధుడైన టీటీకే ప్రెస్టీజ్ ఎమిరిటస్ చైర్మన్ టీటీ జగన్నాథన్ శుక్రవారం బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 77 సంవత్సరాలు. ఆయన చెన్నై ఐఐటీ గోల్డ్ మెడలిస్ట్ కావడమే కాకుండా కార్నెల్ యూనివర్సిటీ డాక్టరేట్ కూడా పొందారు. గత 50 సంవత్సరాలుగా ఆయన తన తాత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి టీటీ కృష్ణమాచారి స్థాపించిన టీటీకే ప్రెస్టిజ్ కంపెనీ బోర్డులో ఉన్నారు. 1975లో టీటీకే ప్రెస్టీజ్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథన్ 2000 సంవత్సరం వరకు అదే పదవిలో కొనసాగారు. ఆ తర్వాత 2019 వరకు ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. అనంతరం నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/చైర్మన్‌గా కొనసాగారు. ఈ ఏడాది మార్చి 25న చైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దివాలా దశలో ఉన్న టీటీకే ప్రెస్టీజ్ కంపెనీని బిలియన్ డాలర్ కంపెనీగా తీర్చిదిద్దటంలో జగన్నాథన్ కీలక పాత్ర పోషించారు. ఆయన సారథ్యంలో కంపెనీ విభిన్న ఉత్పత్తులను మార్కెట్లోకి ప్రవేశపెట్టడం ద్వారా చిన్న గృహోపకరణాల విభాగంలో అగ్రగామిగా నిలిచింది.

## దీపావళికి ముందు ఈ కారు ధర భారీగా తగ్గింది ఎంతంటే..




కేంద్రం జీఎస్టీ తగ్గిన తర్వాత కార్ల ధరలు భారీగా తగ్గిన విషయం తెలిందే. అలాగే ఇప్పుడు దీపావళి పండగ వస్తోంది. ఇందులో భాగంగా కార్ల ధరలపై మరింతగా డిస్కౌంట్ అందిస్తున్నాయి కంపెనీలు. ఎర్టిగా మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న లలో ఒకటి. అరీనా రిటైల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయిస్తున్న మారుతి సుజుకి ఎర్టిగా గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ పెరుగుతున్న విభాగంలోకి వస్తుంది. సెప్టెంబర్ 22 నుండి భారతదేశం అంతటా అమల్లోకి వచ్చిన కొత్త %+%% కింద పన్ను మార్పుల తర్వాత మారుతి సుజుకి ధరలను తగ్గించింది . ఈ **GST** తగ్గింపుతో మారుతి సుజుకి ఎర్టిగా అన్ని వేరియంట్‌లు రూ. 47,000 వరకు చౌకగా మారాయి. మారుతి సుజుకి ఎర్టిగా ధర:మారుతి సుజుకి ఎర్టిగా ధరలను వేరియంట్లను బట్టి రూ.32,000 నుండి రూ. 47,000 వరకు తగ్గించారు. ఇది మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికలలో లభిస్తుంది. మారుతి సుజుకి ఎర్టిగా ఇప్పుడు రూ.8.80 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) ప్రారంభ ధరకు వస్తుంది. ఇది తగ్గింపుకు ముందు రూ. 9.12 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) ఉండేది. మారుతి సుజుకి ఎర్టిగా టాప్ ఎండ్ ధర ఇప్పుడు రూ.12.94 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ). ఇది మునుపటి టాప్-ఎండ్ ధర రూ.13.41 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) నుండి పెరిగింది.

## పానీపూరి వాటర్ బాగున్నాయని తాగేస్తున్నారా..




సీజన్‌తో సంబంధం లేకుండా తినే ఫాస్ట్ ఫుడ్ ఏదైనా ఉందంటే అది పానీపూరీ. ఇదొక ఫాస్ట్ ఫుడ్. ఎండాకాలంలో సాయంత్రం కూడా స్ట్రీట్ ఫుడ్ సెంటర్ల వైపు చూస్తే పానీపూరీ బండ్ల క్యూ కనిపిస్తుంది.నలుగురైదుగురు వ్యక్తులు గోల్ గప్పాల కోసం ప్లేట్లు పట్టుకుని.. ఇలా ప్లేటులో పానీపూరీ పెడితే ఇలా మింగుతారు. హైదరాబాద్, ముంబై, బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో పానీపూరీ ప్రియులు ఎక్కువగా కనిపిస్తారు. ఒక ప్రదేశం దగ్గర రుచి బాగున్నప్పుడు, ఎంత దూరం వెళ్లి అయినా తింటారు.పానీపూరీ తిన్న తర్వాత చాలా మంది ఆ నీళ్లు తాగుతుంటారు. ఆ నీళ్లు ఆరోగ్యానికి మంచిది కాదని పరిశోదనలు చేసి షాకింగ్ నిజాలు భయటపెట్టారు. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆ నీరు ముదురు రంగులో కూడా లైట్ రంగులో ఉంటే యాసిడ్ కలిపినట్లేనట. పేపర్ కప్పుకు బదులు స్టీల్ బౌల్ లేదా గ్లాసులో నీళ్లు పోస్తే అంచుల చుట్టూ మరకలు ఏర్పడతాయి. మీరు కనుగొనలేకపోతే, మీరు పరిశీలన ద్వారా కనుగొనవచ్చు.అవి తాగిన తర్వాత, గొంతునొప్పి, చికాకు లేదా కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే, పానీపూరీ నీటిలో యాసిడ్ కలిపినట్లేఅని నిపుణులు అంటున్నారు. పానీపూరీని తీసుకున్న తర్వాత మీకు వాంతులు లేదా వికారం అనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించవచ్చు. అందుకే పిల్లలను పానీపూరీ వంటి వాటికి దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ ఆకులు తిన్నారంటే డయాబెటిస్ పరార్..




మన చుట్టూ ఎన్నో రకాల చెట్లు, మొక్కలు ఉంటాయి. ఈ చెట్లు, మొక్కల ఆకులు, పువ్వులు, పండ్లు ఆహారంతో సహా అనేక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. చాలా వరకు ఆకులను జంతువులకు మేతగా వేస్తుంటారు. అనేక ఔషధ గుణాలు కలిగిన కొన్ని ఆకులు అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగపడతాయి. వాటిని సరిగ్గా ఎలా ఉపయోగించాలో కాస్త తెలుసుకుంటే చాలు. మరి ఆ ఆకులు ఏవో, ఎలా వాడాలో తెలుసుకుందాం. బే ఆకు: ఈ ఆకు ఆహార రుచిని పెంచుతుంది. అంతే కాదు గుండెని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపు నొప్పిని తగ్గించి, మలబద్ధకాన్ని తొలగిస్తుంది. అలాగే డయేరియా నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహానికి కూడా ఈ ఆకులు ప్రయోజనకరంగా ఉంటాయి.కరివేపాకు..: ఈ ఆకు ఆహారానికి మంచి సువాసన ఇవ్వడమే కాకుండా, గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండే ఈ ఆకు రక్తహీనతను తొలగిస్తుంది. అలాగే హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే ఈ ఆకులను తీసుకోవడం చాలా ముఖ్యం.కొత్తిమీర ఆకులు..: కొత్తిమీర వంట రుచిని, వాసనను మెరుగుపరచడమే కాకుండా విటమిన్లు A, C, E లను కూడా అందిస్తుంది. కొత్తిమీర తినడం వలన కంటి చూపును మెరుగుపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రక్త కణాలను ప్రభావవంతంగా చేస్తుంది. అలాగే రక్తాన్ని పెంచడానికి దోహదపడుతుంది. మెంతి ఆకులు..:ాలామంది మెంతి ఆకు కూరను తినేందుకు ఇష్టపడరు. కానీ ఇది గుండెపోటుకు కారణమయ్యే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మధుమేహాన్ని తగ్గిస్తుంది. అలాగే ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. అంతే కాదు రక్తం గడ్డకట్టడాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

## ఒక్క మామిడి చెట్టుకు 5 ఏసీలు..!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. వేసవికాలం కావడంతో భానుడు భగ్గుమంటున్నాడు. దీంతో వేడిని తట్టుకునేందుకు చాలామంది ఏసీ గదుల్లో కాలం గడుపుతున్నారు. అయితే ఏసీలో ఎక్కువసేపు ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువసేపు ఏసీలో ఉంటే కాళ్ళు నొప్పులు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు వస్తాయి.అలానే శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వాళ్ళు ఏసీల్లో ఉండడం చాలా ప్రమాదకరం. అందుకే ఏసీల కంటే ఎక్కువ చల్లధనాన్ని అందిచే మామిడి చెట్టును ఈ ప్రకృతి మనకి అందించింది. ఐదు ఏసీలు 1000 గంటల సమయం పాటు అందించే చల్లధనాన్ని ఒక్క మామిడి చెట్టు అందించగలదని పలు అధ్యయనాల్లో వెల్లడైందని నిపుణులు తెలుపుతున్నారు. 50 సంవత్సరాలు వయసు కలిగిన మామిడి చెట్టు తన జీవితకాలంలో 81 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పీల్చుకుంటుందని.. అలానే 271 టన్నుల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందని నిపుణులు పేర్కొన్నారు. కనుక క్లోరో ఫ్లోరో కార్బన్లను విడుదల చేసి పర్యావరణాన్ని నాశనం చేసే ఏసీల వాడకాన్ని తగ్గించమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలానే ఒక మామిడి చెట్టును పెంచి ఆరోగ్యకరమైన చల్లధనాన్ని ఆస్వాదించమని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# ఆస్తమాకు శాశ్వత చికిత్స ఉందా ?



ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్యగా మిగిలిపోయింది. భారతదేశంలో కూడా ప్రతి సంవత్సరం ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. దీన్ని సకాలంలో నియంత్రించకపోతే, అది మరణానికి కూడా కారణం కావచ్చు. చాలా సందర్భాలలో, ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించలేరు. ఇది సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా భావించి ప్రజలు దీనిని విస్మరిస్తారు. దీంతో ఈ వ్యాధి నానాటికీ పెరుగుతోంది. సమస్య తీవ్రరూపం దాల్చినప్పుడు రోగులు వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకుంటారు. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఆస్తమా అనేది శాశ్వత చికిత్స కాదు. ఈ వ్యాధిని మాత్రమే నియంత్రించవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత, అది ఎప్పటికీ తగ్గదు. ఆస్తమా అంటే ఏమిటి, అది ఎందుకు వస్తుంది, దానికి శాశ్వత నివారణ ఎందుకు లేదు ? ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి అని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో శ్వాసనాళం వాపు మొదలై తగ్గిపోతుంది. దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శ్వాసనాళంలో శ్లేష్మం రావడం ప్రారంభమవుతుంది. ఈ సమస్య కొనసాగితే ప్రాణాంతకం కూడా కావచ్చు. ఆస్తమా ఏ వయసులోనైనా వస్తుంది. కానీ పిల్లలు, వృద్ధులు ఈ వ్యాధిబారిన పడే అతిపెద్ద బాధితులు. దేశంలో ఆస్తమా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యం ఈ వ్యాధి కేసులు పెరగడానికి ప్రధాన కారణం.ఈ వ్యాధి కాలుష్యం, అధిక ధూమపానం, ఏదైనా రకమైన శ్వాసకోశ సంక్రమణకు గురికావడం వల్ల సంభవిస్తుంది. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఈ వ్యాధి వస్తుంది. అంటే మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు ఈ వ్యాధితో బాధపడినట్లయితే, మీరు కూడా దానితో బాధపడే అవకాశం ఉంది. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది జన్యు, పర్యావరణ కారణాల వల్ల సంభవిస్తుంది. ఆస్తమాను పూర్తిగా తొలగించగల వైద్య చికిత్స లేదు. ఒక వ్యక్తిలో ఆస్తమా దాడులు అతని రోగనిరోధక వ్యవస్థ కారణంగా కూడా సంభవిస్తాయి. ఈ రకమైన సమస్యకు శాశ్వత చికిత్స కష్టం అవుతుంది. అందుకే ఆస్తమాకు మందు లేదు. అయితే ఇది ఆందోళన చెందాల్సిన విషయం కాదు. మంచి జీవనశైలి, మెరుగైన ఆహారపు అలవాట్లు, ఇన్‌హేలర్‌ను ఉపయోగించడం ద్వారా ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు.ఆస్తమాకు శాశ్వత నివారణ లేదని, అయితే దాని మందుల కోర్సును పూర్తి చేయడం అవసరమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి వస్తే మందులను మధ్యలో వదలకూడదు. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఆస్తమాను నియంత్రించడానికి మందులు తీసుకుంటారు. కానీ కొంచెం ఉపశమనం పొందిన తర్వాత చికిత్సను వదిలివేస్తారు. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు కాబట్టి. అటువంటి పరిస్థితిలో ఆస్తమా మళ్లీ దాడి చేస్తుంది. ఈ వ్యాధిని నియంత్రించడానికి ప్రజలు ఔషధాల కోర్సును మధ్యలోనే వదిలివేయకూడదని సూచించారు. ఈ వ్యాధి నివారణ కూడా ముఖ్యం. దీని కోసం మీరు మీ చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి, దుమ్ము, మట్టి, పొగ నుండి రక్షణ చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా వ్యాయామాలు చేయండి. అధిక నూనెను తీసుకోవడం మానుకోండి, ధూమపానం చేయవద్దు, మురికి ప్రదేశాలలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించండి.

## ఆ సమయంలో తీవ్ర కడుపునొప్పి వేధిస్తుందా?



మహిళలు ఋతుస్రావం రోజుల్లో తీవ్ర శారీరక అసౌకర్యానికి గురవుతుంది. అధిక రక్తస్రావంతో పాటు పొత్తి కడుపులో నొప్పి, తలనొప్పి, కాళ్లు, వెన్నునొప్పి, కడుపు నొప్పి వంటి సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.కొందరికి పీరియడ్స్ పెయిన్ మరింత తీవ్రంగా ఉండడం వల్ల కనీసం లేచి నిలబడలేని పరిస్థితి నెలకొంటుంది. అంతేకాదు ఆ 5 రోజులలో మానసిక స్థితి కూడా సవ్యంగా ఉండదు. శరీరం కూడా బలహీనంగా ఉంది. దీని కారణంగా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతుంది.ప్రతినెలా ఇలాంటి అనుభవాలు ఎదురవుతుంటంతో మరింత విసుగు తెప్పిస్తుంది. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రుతుక్రమంలో శారీరక అసౌకర్యాన్ని సులభంగా దూరం చేసుకోవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..రుతుక్రమం వచ్చే రోజుల్లో ఆహారం సక్రమంగా తీసుకోవాలి. అయితే ఈ సమయంలో వేయించిన ఆహారం, అధిక ఉప్పు ఉండే చిరుతిళ్లకు దూరంగా ఉండాలి.ఇటువంటి ఆహారాలు శరీరంలో నీరు నిలుపుదలకి కారణమవుతాయి. దీంతో శరీరం చాలా బరువుగా అనిపించి, అసౌకర్యం పెరుగుతుంది.పీరియడ్స్ సమయంలో వ్యాయామం చేయకపోవడమే మంచిది. ఇది అస్సలు మంచిది కాదు. బదులుగా ఋతుస్రావం సమయంలో శారీరక అసౌకర్యం, నొప్పిని తగ్గించడానికి యోగా ఉత్తమ మార్గం.నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు మందులు వేసుకునే బదులు తేలికపాటి వ్యాయామం చేస్తే ఆరోగ్యం కుదుటపడుతుంది. అలాగని భారీ వ్యాయామం చేయకూడదు.పీరియడ్స్ సమయంలో స్త్రీల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని కారణంగా మానసిక స్థితి చికాకుగా మారుతుంది. దీంతొ స్వీట్లు తినాలనే కోరిక పెరుగుతుంది. కానీ ఈ సమయంలో చక్కెర ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తినడం ప్రమాదకరం. స్వీట్లు తినాలనుకుంటే డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది.పీరియడ్స్ రోజుల్లో టీ, ఆల్కహాల్ తాగడం మానుకోవాలి. టీ, కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.ఆల్కహాల్ తాగడం వల్ల కూడా శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఇది పీరియడ్స్ సమయంలో ఎక్కువ అలసటకు దారితీస్తుంది. తలనొప్పి రావచ్చు.పీరియడ్స్ సమయంలో పాలు లేదా పాల ఉత్పత్తులను నివారించాలి. ఇవి గ్యాస్, గుండెల్లో మంట, కడుపు నొప్పి సమస్యను పెంచుతాయి. కొన్నిసార్లు ఇది మలబద్ధకం సమస్యను కూడా పెంచుతుంది. బహిష్టు సమయంలో తేలికపాటి, పౌష్టికాహారం తీసుకోవాలి. రాత్రిపూట మేల్కొనే అలవాటు ఉంటే, పీరియడ్స్ సమయంలో ఈ అలవాటుకు దూరంగా ఉండాలి. నిద్రలేమి సమస్యలు మరింత డిప్రెషన్‌కు కారణమవుతాయి. అంతేకాకుండా ఈ సమయంలో శరీరానికి విశ్రాంతి అవసరం. ఇది శారీరక అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

## ఆహాలోకి రాబోతున్న గోదావరి లవ్ కామెడీ 'ఆనందలహరి'!




తెలుగులో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన సురేష్ ప్రొడక్షన్స్ ఇప్పుడు ఓటీటీ కోసం తెరకెక్కించిన కొత్త సిరీస్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఎస్పీ మినీ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ రొమాంటిక్ కామెడీ సిరీస్‌కు 'ఆనందలహరి' అనే పేరు పెట్టారు. గోదావరి సోయగాల నేపథ్యంలో సాగే ఈ కథలో అందమైన అనుబంధాలు, ముద్దైన ప్రేమ, హాస్యాన్ని కలిపి ఒక ఫీల్ గుడ్ టచ్‌తో అందించనున్నారు. అభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబికా టుటికలిలి జంటగా ఈ సిరీస్‌లో కనిపించనున్నారు. కొత్త ముఖాలు అయినప్పటికీ, వారి జోడీ తెరపై ఫ్రెష్‌నెస్ తీసుకురాబోతుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. లిలిసాయి వనపల్లి దర్శకత్వం వహిస్తుండగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. దీపావళి సందర్భంగా ప్రేక్షకులకు ఫ్యామిలీతో కూర్చొని చూసే ఓ మధురమైన కథను అందించాలనే ఉద్దేశంతో, ఈ నెల 17 నుంచి ఆహా ప్లాట్‌ఫారమ్‌లో 'ఆనందలహరి' స్ట్రీమింగ్ కానుంది. పండగ వాతావరణంలో వెలిగే దీపాల్లా, ఈ కథ కూడా ఆనంద క్షణాలను పంచుతుందని మేకర్స్ చెబుతున్నారు. గోదావరి ఒడ్డున జరిగే చిన్న చిన్న కుటుంబ కలహాలు, వాటిలో కలిసే ప్రేమ, నవ్వులు, స్నేహం ఇవన్నీ కలగలిపి సరదాగా సాగించేలా తెరకెక్కించారు. పంచ్ డైలాగులు, లైట్ హార్ట్‌డెడ్ కమెడీ, ఎమోషనల్ టచ్ పూర్తిస్థాయి ఫ్యామిలీ ప్యాకేజ్‌గా ఈ సిరీస్ ఉండబోతోంది. ఉత్పత్తి విలువలు, నాణ్యమైన టెక్నికల్ వర్క్, అందమైన లొకేషన్స్ ఇవన్నీ కలిసి 'ఆనందలహరి'ని ఓటీటీలో ప్రత్యేకంగా నిలబెట్టేలా కనిపిస్తున్నాయి. అప్డేట్స్, ట్రైలర్ డేట్ త్వరలో వెల్లడించనున్నట్లు టీమ్ తెలిపింది.

## 'జూనియర్ మిక్స్‌డ్ టీమ్‌లో భారత్‌కు కాంస్యం"




జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో చరిత్ర సృష్టించిన భారత జట్టు – కాంస్యంతో గర్వకారణం గువాహటి వేదికగా జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో కాంస్యం పతకం సాధించి కొత్త చరిత్ర రాసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో గ్రూప్ దశలో అజేయంగా నిలిచిన భారత్, క్వార్టర్స్‌లో లిలిపటిష్టమైన దక్షిణ కొరియాను చిత్తుచేసిలిలి సెమీస్‌కు చేరడం విశేషం. సెమీస్‌లో పోరాటం, కానీ ఇండోనేషియా ముందు తలవంచిన భారత్ సెమీఫైనల్స్‌లో భారత్ ఇండోనేషియాతో తలపడగా, లిలి0–2 (35–45, 21–45)లిలి తేడాతో ఓటమి చవిచూసింది. అయినప్పటికీ,సెమీస్ దశ చేరుకున్నందున భారత్‌కు కాంస్యం హామీ అయింది. ఇది ఈ టోర్నీ చరిత్రలో లిలిభారత్ గెలుచుకున్న అరుదైన పతకాలలో ఒకటిగాలిలి నమోదు కానుంది. మెన్స్ డబుల్స్‌లో శుభారంభం కానీ తర్వాత మ్యాచ్‌లు చేజారాయి.మెన్స్ డబుల్స్‌లో భార్గవ్, విశ్వ జోడీలిలి 9–6 తేడాతో ముబారక్, ప్రమనో జంటపై విజయం సాధించి లిలిభారత్‌కు ఆధిక్యాన్ని అందించారు. ఉమెన్స్ సింగిల్స్‌లో ఉన్నతి హుడా ఆధిక్యాన్ని 18–16 వరకు చక్కగా నిలబెట్టినాలిలి, తర్వాతి మ్యాచ్‌ల్లో షట్లర్లు ఒత్తిడిని తట్టుకోలేక వెనక్కి తగ్గారు. ఇండోనేషియా జట్టు అద్భుత సమన్వయంతో రీ బౌన్స్ ఇచ్చిలిలి సెమీస్ నుండి ఫైనల్ బరిలోకి దూసుకెళ్లింది. భారత్ ప్రదర్శనపై జాతీయ స్థాయిలో ప్రశంసల వర్షం ఇటువంటి ప్రతిష్ఠాత్మక వేదికపై లిలియువ షట్లర్లు చూపించిన నిబద్ధత, పోరాటస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం భారత బ్యాడ్మింటన్ భవిష్యత్తు మరింత బలంగా ఉన్నదనేది స్పష్టంచేసింది.

## హైదరాబాద్‌కు చుక్కెదురు




హైదరాబాద్, ఆట ప్రతినిధి: ప్రైమ్ వాలీబాల్ లీగ్(పీవీఎల్)లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్‌కు చుక్కెదురైంది. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 0–3(10–15, 14–16, 15–17)తో ఢిల్లీ తూఫాన్స్ చేతిలో ఓటమిపాలైంది. మ్యాచ్‌లో మొదటి నుంచే ఒకింత తడబడ్డ హైదరాబాద్ పుంజుకుని పోటీలోకి వచ్చినా లాభం లేకపోయింది. ఢిల్లీ ప్లేయర్ కార్లోస్ తన సూపర్ సర్వ్‌లతో బ్లాక్‌హాక్స్‌కు పరీక్ష పెట్టాడు. మరోవైపు సెంటర్‌లో ఆనంద్..ఢిల్లీకి కీలకంగా వ్యవహరించాడు. ఈ మ్యాచ్‌కు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పీవీఎల్‌తో దేశంలో వాలీబాల్‌కు మరింత ఆదరణ పెరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఫ్రాంచైజీ యజమాని అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

# విజయ్ కొత్త సినిమా లాంచ్..

## హీరోయిన్‌గా ఆ అందాల భామ కన్ఫర్మ్!



విజయ్ దేవరకొండ అభిమానులకు గుడ్ న్యూస్! 'కింగ్డమ్' మూవీ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న విజయ్ దేవరకొండ, తన తదుపరి సినిమాను లాంఛనంగా ప్రారంభించాడు. దిల్ రాజు నిర్మాణంలో, 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ తెరెకెక్కనుంది. మాస్ యాక్షన్, రూరల్ డ్రామా నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం ప్రారంభ వేడుక శనివారం హైదరాబాద్‌లో సైలెంట్‌గా జరిగింది.ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అంచనాలు నెలకొన్నాయి. "కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే.." అనే పంచ్ లైన్‌తో, కత్తి పట్టుకున్న రక్తంతో తడిచిన చేయి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇప్పటికే విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచారు. సినిమా రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నడవనుందని విజయ్ గతంలో వెల్లడించాడు. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కి మూవీ యూనిట్ అంతా హాజరవగా, అక్కడ నుంచి లీకైన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కి కీర్తి సురేష్ హాజరుకావడం, ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్ అని గట్టి సంకేతాలు ఇస్తోంది. గతంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఉండనుందని రూమర్లు రాగా,ఇప్పుడు ఈ పిక్‌తో క్లారిటీ వచ్చినట్టే అని అంటున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తైన నేపథ్యంలో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. విజయ్ దేవరకొండ మాస్ మేనరిజం, బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు మరోసారి పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనపించనున్నారని టాక్. ఇక కీర్తి సురేష్ వంటి టాలెంటెడ్ నటితో ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో పాటు సినిమా క్రేజును పెంచుతోంది. 'లైగర్', 'ఖుషి' లాంటి సినిమాల తర్వాత విజయ్ దేవరకొండకు సరైన హిట్ దక్కలేదు. అయితే ఈసారి దర్శకుడు, కథతో పాటు బలమైన టెక్నికల్ టీమ్‌ను రెడీ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో విజయ్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? అన్న ఆసక్తికర ప్రశ్నకు సమాధానం త్వరలోనే లభించనుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ మూవీపై అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో ఉత్సాహం



మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ గ్రౌండ్స్ ఉత్సాహంతో మార్మోగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతరజిల్లాల నుంచి మొత్తం 26 జట్లు హాజరై తమ ప్రతిభను చాటుకునేందుకు మైదానంలోకి దిగాయి. ఓపెనింగ్ డే నుంచే పోటీల్లో హోరాహోరి జోరు కనిపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాల జట్లు శుభారంభం చేస్తూ ప్రేక్షకుల చప్పట్లతో మైదానాన్ని సందడి చేశాయి.మహబూబ్‌నగర్ జట్టు 09–01 తేడాతో వికారాబాద్‌పై డామినేట్ చేసింది.నాగర్‌కర్నూల్ జట్టు 06–03తో కామారెడ్డిని ఓడించింది.మరో మ్యాచ్‌లో లిలినాగర్‌కర్నూల్ 07–01తో నారాయణపేటపై ఘనవిజయం సాధించింది.మహబూబ్‌నగర్ జట్టు 16–01 భారీ తేడాతో పెద్దపల్లిని చిత్తు చేసింది.గద్వాల జట్టు 10–08 తేడాతో వనపర్తిపై విజయం సాధించింది.పోటీలను ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, విక్రమాదిత్యారెడ్డిలిలి ప్రారంభించారు. ఉదయం నుంచే గ్రౌండ్ చుట్టూ ప్రేక్షకుల రద్దీ కనిపించగా, స్థానిక క్రీడాభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. మరిన్ని మ్యాచ్‌లు కీలక దశలోకి అడుగుపెట్టనున్న నేపథ్యంలో ఈ టోర్నీపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దృష్టి నెలకొంది.లిలి క్రీడాకారుల ప్రతిభ, ఫిట్‌నెస్, స్ట్రాటజీఅన్నింటికీ పరీక్ష సమయం వచ్చేసింది!




Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com